లభించింది? మన్మనాభవ. సద్గురువు రూపంలో వరదాని పిల్లలను చూస్తున్నారు. అందరు మహామంత్ర ధారులు, మహాదాని, వరదాని, సద్గురువు యొక్క పిల్లలు మాష్టర్ సద్గురువులు. లేదా గురువు యొక్క మనువలుగా అయ్యారు. మనువలకి హక్కు ఎక్కువగా ఉంటుంది. బ్రహ్మ యొక్క పిల్లలు అంటే మనువలు కూడా అయ్యారు. పిల్లలు కూడా మరియు మనవలు కూడా! ఎంత బాబా యొక్క సంబంధమో అంతగా మీకు సంబంధం ఉంటుంది. సర్వ సంబంధాలలో అధికారి ఆత్మలు. భోళానాథ్ బాబా నుండి అన్నీ తీసుకోవటంలో తెలివైనవారు. మంచి వ్యాపారులు కూడా! వ్యాపారం చేసారు కదా? భగవంతునితో వ్యాపారం చేస్తాము అని ఎప్పుడైనా ఆలోచించారా? మరియు వ్యాపారంలో మీరు తీసుకున్నది ఏమిటి? వ్యాపారంలో లభించింది ఏమిటి? (ముక్తి - జీవన్ముక్తి) కేవలం ముక్తి, జీవన్ముక్తియే లభించిందా? వ్యాపారులతో పాటు గారడి చేసేవారు కూడా! వ్యాపారం ఎంత ఉన్నతంగా చేసారంటే ఇక ఏ వ్యాపారం చేయవలసిన అవసరమే లేదు. ఏ వస్తువు యొక్క వ్యాపారం చేయలేదు కానీ వస్తువులను ఇచ్చే దాతతో వ్యాపారం చేసారు. దానిలోనే అన్నీ వచ్చేసాయి కదా! దాతనే మీ వారిగా చేసేసుకున్నారు. మంచిది.

## సంగమయుగీ బ్రాహ్మణ జీవితంలో పవిత్రత యొక్క గొప్పతనం ..... 6-1-82

పవిత్రతా సాగరుడు, సదా పూజ్యుడైన శివబాబా మాట్లాడుతున్నారు-

ఈరోజు బాప్‌దాదా విశేషంగా పిల్లల యొక్క పవిత్రతా రేఖను చూస్తున్నారు. సంగమయుగంలో విశేషంగా బాబా నుండి రెండు వరదానాలు పిల్లలందరికీ లభిస్తున్నాయి. ఒకటి - సహజయోగి భవ! రెండు - పవిత్ర భవ! ఈ రెండు వరదానాలు ప్రతి ఒక్క బ్రాహ్మణాత్మ పురుషార్థం అనుసరించి జీవితంలో ధారణ చేస్తుంది. ఈవిధమైన ధారణాస్వరూప ఆత్మలను చూస్తున్నారు. ప్రతి ఒక పిల్లవాని మస్తకం మరియు నయనాల ద్వారా పవిత్రత యొక్క మెరుపు కనిపిస్తుంది. సంగమయుగీ బ్రాహ్మణుల గొప్ప జీవితం యొక్క గొప్పతనం - పవిత్రత. పవిత్రత బ్రాహ్మణజీవితం యొక్క శ్రేష్ఠ అలంకరణ. ఏవిధంగా అయితే స్థూలశరీరంలో విశేషంగా శ్వాస అవసరమో, శ్వాస లేకపోతే జీవితం లేదు అదేవిధంగా బ్రాహ్మణజీవితం యొక్క శ్వాస - పవిత్రత. 21 జన్మల ప్రాప్తికి ఆధారం అంటే పునాది - పవిత్రత. ఆత్మ అంటే పిల్లలు, తండ్రిని కలుసుకోవడానికి ఆధారం - పవిత్రబుద్ధి. సంగమయుగీ సర్వ ప్రాప్తులకు ఆధారం - పవిత్రత. పవిత్రత పూజ్యపదవి పొందడానికి ఆధారం. ఈ గొప్ప వరదానాన్ని సహజంగా పొందారా? వరదాన రూపంలో అనుభవం చేసుకుంటున్నారా లేక శ్రమతో పొందుతున్నారా? వరదానంలో శ్రమ ఉండదు. కానీ వరదానాన్ని సదా జీవితంలో పొందడానికి కేవలం ఒక విషయం యొక్క ధ్యాస ఉండాలి - వరదాత మరియు వరదాని, ఇద్దరి సంబంధం సమీపంగా మరియు స్నేహంతో నిరంతరం ఉండాలి. వరదాత మరియు వరదాని ఆత్మ, ఇద్దరు కంబైండ్ రూపంలో ఉంటే పవిత్రత యొక్క ఛత్రఛాయ స్వతహాగా ఉంటుంది. ఎక్కడ సర్వశక్తివంతుడైన బాబా ఉంటారో


Created by Universal Document Converter

అక్కడ అపవిత్రత అనేది కలలో కూడా రాలేదు. సదా బాబా మరియు మీరు దంపతుల రూపంలో ఉండండి. సింగిల్‌గా కాదు, యుగల్‌గా ఉండండి. సింగిల్‌గా అయిపోతే పవిత్రత యొక్క సౌభాగ్యం పోతుంది. కంబైండ్‌గా ఉంటే పవిత్రత యొక్క సౌభాగ్యం మరియు శ్రేష్ఠభాగ్యం మీ వెంట ఉంటాయి. కనుక బాబాని వెంట ఉంచుకోవటం అంటే మీ యొక్క సౌభాగ్యాన్ని మరియు భాగ్యాన్ని వెంట ఉంచుకోవటం. కనుక అందరు సదా బాబాని వెంట ఉంచుకునే అభ్యాసీలే కదా? విశేషంగా డబల్‌విదేశీ పిల్లలకు ఒంటరిగా ఉండే జీవితం ఇష్టం కాదు కదా? సదా తోడు కావాలి కదా! కనుక బాబాని తోడుగా చేసుకున్నారు అంటే సదాకాలిక పవిత్రతను ధారణ చేశారు. ఈవిధమైన దంపతులకు పవిత్రత చాలా సహజం. పవిత్రతయే స్వతహా జీవితంగా అవుతుంది. పవిత్రంగా ఉందాం, పవిత్రంగా అవుదాం... అనే ప్రశ్నే ఉండదు. బ్రాహ్మణుల జీవితమే - పవిత్రత. బ్రాహ్మణజీవితం యొక్క ప్రాణదానమే - పవిత్రత. ఆది, అనాది స్వరూపమే - పవిత్రత. ఎప్పుడైతే నేను ఆది, అనాది పవిత్ర ఆత్మను అని స్మృతి వచ్చిందో, అలా స్మృతి రావటం అంటే పవిత్రత యొక్క సమర్థత రావటం. స్మృతి స్వరూప, సమర్థ ఆత్మల నిజసంస్కారం - పవిత్రత. సాంగత్యదోషం యొక్క సంస్కారం - అపవిత్రత. అయితే నిజసంస్కారాన్ని ప్రత్యక్షం చేయటం సహజమా లేక సాంగత్యదోషం యొక్క సంస్కారాన్ని ప్రత్యక్షం చేయటం సహజమా? బ్రాహ్మణజీవితం అంటే సహయోగి మరియు సదాకాలికంగా పావనజీవితం. పవిత్రత - బ్రాహ్మణజీవితం యొక్క, విశేష జన్మయొక్క విశేషత. పవిత్ర సంకల్పాలు - బ్రాహ్మణుల బుద్ధికి భోజనం. పవిత్రదృష్టి - బ్రాహ్మణుల కంటివెలుగు. పవిత్రకర్మ - బ్రాహ్మణజీవితం యొక్క విశేష వ్యాపారం. పవిత్ర సంబంధం మరియు సంప్రదింపులు - బ్రాహ్మణజీవితం యొక్క మర్యాద.

అయితే ఆలోచించండి - బ్రాహ్మణజీవితం యొక్క గొప్పతనం ఏమిటి? పవిత్రత కదా! ఇటువంటి గొప్ప స్థితిని తయారుచేసుకోవడానికి శ్రమ చేయకండి, హఠంతో తీసుకురాకండి. శ్రమ మరియు హఠంతో చేసేది నిరంతరం ఉండలేదు. కానీ పవిత్రత అనేది బ్రాహ్మణజీవితం యొక్క వరదానం కనుక దీనిలో శ్రమ మరియు హఠం ఎందుకు? మీ స్థితిని మీదిగా చేసుకోవటంలో శ్రమ ఎందుకు? పరాయి వస్తువుని మీదిగా చేసుకోవటంలో శ్రమ అనిపిస్తుంది. పరాయి వస్తువు అపవిత్రత, పవిత్రత కాదు. రావణుడు పరాయివాడు, మీవాడు కాదు. బాబా మీ వారు, రావణుడు పరాయివాడు. కనుక బాబా యొక్క వరదానం - పవిత్రత మరియు రావణుని శాపం - అపవిత్రత. అయితే రావణుని పరాయి వస్తువుని మీదిగా ఎందుకు చేసుకుంటున్నారు? పరాయి వస్తువు మంచిగా అనిపిస్తుందా? మీ వస్తువు వలన మీకు నషా ఉంటుంది కదా! కనుక సదా స్వస్వరూపం - పవిత్రత, స్వధర్మం - పవిత్రత అంటే ఆత్మ యొక్క మొదటి ధారణ పవిత్రత. స్వదేశం - పవిత్రదేశం. స్వరాజ్యం - పవిత్ర రాజ్యం. స్వయం యొక్క స్మృతిచిహ్నం - పరమపవిత్రపూజ్యులు. కర్మేంద్రియాల యొక్క అనాది స్వభావం - సుకర్మ. వీటిని స్మృతి ఉంచుకుంటే శ్రమ మరియు హఠం నుండి ముక్తులు అవుతారు. పిల్లలు శ్రమ చేయటం బాప్‌దాదా చూడలేరు. అందువలనే చెప్తున్నారు మీరందరు పవిత్ర ఆత్మలు, ఈ స్వమానంలో స్థితులై ఉండండి. స్వమానం ఏమిటి? నేను పరమ పవిత్ర ఆత్మను. సదా మీ ఈ స్వమానం యొక్క ఆసనంపై స్థితులై ప్రతి కర్మ చేయండి. అప్పుడు సహజంగా వరదానిగా అయిపోతారు. ఇదే సహజమైన ఆసనం. కనుక సదా పవిత్రత యొక్క మెరుపు మరియు నిశ్చయంలో ఉండండి. స్వమానం ముందు దేహాభిమానం రాలేదు. అర్థమైందా!


Created by Universal Document Converter

డబల్ విదేశీయులు దీనిలో పాస్ అయిపోయారు కదా? హఠయోగులు కాదు కదా? శ్రమ చేసే యోగులు కాదు కదా? ప్రేమలో ఉంటే శ్రమ సమాప్తి అయిపోతుంది. లవలీన ఆత్మగా అవ్వండి. సదా ఒక బాబా తప్ప మరెవ్వరు లేరు ఇదే స్వతహా పవిత్రత. ఈ పాట పాడటం రావటంలేదా? ఈ పాట పాడటమే సహజ పవిత్ర ఆత్మగా అవ్వటం.

ఈవిధంగా సదా స్వ ఆసనం యొక్క అధికారి ఆత్మలకు, సదా బ్రాహ్మణజీవితం యొక్క గొప్పతనాన్ని మరియు విశేషతలను జీవితంలో ధారణ చేసే ఆది, అనాది పవిత్ర ఆత్మలకు, స్వస్వరూపం, స్వధర్మం, సుకర్మలో స్థితులయ్యే శ్రేష్ట ఆత్మలకు మరియు పరమపవిత్ర పూజ్య ఆత్మలకు, పవిత్రత యొక్క వరదానాన్ని పొందిన మహాన్ ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## లండన్ గ్రూప్‌తో అవ్యక్త బాప్‌దాదా యొక్క సంభాషణ.....8-1-82

అతి మధురమైన, అతి ప్రియమైన బాప్‌దాదా మాట్లాడుతున్నారు -

ఈరోజు విశేషంగా లండన్ నివాసి పిల్లలను కలుసుకునేటందుకు వచ్చారు. బాప్‌దాదాకి అందరు ప్రియమైనవారే అందరికీ విశేషంగా కలుసుకునే అవకాశం లభించింది కానీ ఈరోజు విశేషంగా లండన్ నివాసీయులను కలుసుకుంటున్నారు. లండన్ నివాసీ పిల్లలు సేవలో, హృదయం లేదా ప్రాణంతో, దయ లేదా ప్రేమతో తమ యొక్క సహయోగం ఇచ్చారు మరియు ఇస్తూనే ఉంటారు. స్వయం యొక్క ఎగిరేకళలో కూడా మంచి ధ్యాస ఉంది. ఎక్కడైనా కానీ నెంబరువారీగా అయితే ఉంటారు. అయినప్పటికీ పురుషార్థం యొక్క వేగం అయితే మంచిగా ఉంది. (ఒక పక్షి ఎగురుతూ క్లాస్‌లోకి వచ్చింది) ఎగరటం చూసి అందరూ సంతోషిస్తున్నారు కదా! అదేవిధంగా స్వయం యొక్క ఎగిరేకళ కూడా ఎంత ప్రియంగా ఉంటుంది! ఎప్పుడైతే ఫ్రీగా, స్వతంత్రంగా ఉంటారో అప్పుడు ఎగరగలరు, కానీ పైన ఎగరడానికి బదులు క్రిందకి వచ్చేస్తే బంధనలోకి వచ్చేస్తారు. ఎగిరేకళ అంటే బంధనముక్తులుగా, యోగయుక్తులుగా ఉండటం. కనుక లండన్ నివాసులు ఏమని భావిస్తున్నారు? ఎగిరేకళలో ఉన్నారా? క్రిందకి రావటంలేదు కదా? ఒకవేళ క్రిందకి వస్తున్నా, క్రింద ఉన్నవారిని పైకి తీసుకువెళ్ళడానికి వస్తున్నారు కానీ మమూలుగా రావటం లేదు కదా! క్రింద స్థితిలో ఉన్నవారికి ధైర్యం మరియు ఉల్లాసం ఇచ్చి ఎగిరింప చేయడానికి, సేవ కోసం క్రిందికి వచ్చారు మరలా పైకి వెళ్ళిపోవాలి ఈ విధమైన అభ్యాసం ఉందా? ఏమని భావిస్తున్నారు? లండన్ నివాసి గ్రూప్ సదా దేహం మరియు దేహం యొక్క ఆకర్షణకి అతీతంగా, బాబాకి ప్రియంగా ఉండాలి దీనినే కమలపుష్ప సమానస్థితి అంటారు. సేవార్థం ఉంటూ కూడా అతీతంగా మరియు ప్రియంగా ఉండాలి. కనుక అతీతంగా, ప్రియంగా ఉండే గ్రూప్ కదా? లండన్‌తో మొత్తం విదేశీసేవాకేంద్రాల అన్నింటి సంబంధం ఉంది. లండన్ నివాసులు సేవ అనే వృక్షానికి పునాది అయ్యారు. పునాది బలహీనంగా ఉంటే వృక్షం అంతా బలహీనంగా ఉంటుంది. అందువలన పునాది అయిన మీపై సదా మీ యొక్క భాధ్యతా సహితంగా ధ్యాస ఉంచుకోవాలి. తమ యొక్క మరియు విశ్వసేవ యొక్క భాధ్యత అనేది ప్రతి ఒక్కరిపై అయితే ఉంది. అందరు భాధ్యతకిరీటధారులు అని చెప్పాను కదా! ఈ రోజు లండన్ నివాసి పిల్లలకు విశేషంగా ధ్యాస


Created by Universal Document Converter